


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం శనివారం 29-6-2024

పేజీలు :8



# పెరుగుతున్న రేషన్ దందా

### తంబు వెయ్యి డబ్బు చేత పట్టు

### లావు బియ్యం వలన ప్రజలు ఇక్కట్లు..

### సన్న బియ్యం వచ్చేది ఎన్నడో ..

వైరా, జూన్ 28 ( ప్రజా జ్యోతి): కాలక్రమేపి ఒకానొక టైంలో రేషన్ దందా చేయాలి అంటే చాట్ మాట్ గా సరఫరా చేస్తూ దందా సాగేది. కానీ ఇప్పుడు విచ్చలవిడిగా కొనసాగుతుంది అని ఎ గుసగుసలు వినపడుతున్నాయి. మరి ఇది అధికారులు అండదండలతో సాగుతుందా అనేది తెలియాల్సి ఉంది. ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని అధికారులకి సమాచారం తెలియజేస్తే ఆ విషయం రేషన్ దందా చేసే వారికి తెలిసిపోయి అధికారులు వచ్చే సమయానికి వారు వెళ్ళిపోతున్నారనీ, లేదా దారి మళ్లిస్తున్నారు. అని సమాచారం వినపడుతుంది. రేషన్ షాప్ లలో లావు బియ్యం రావడం వలన కొంతమంది ప్రజలు వాటిని తినలేక అమ్ముకుంటున్నారు అని ఎప్పటి నుంచో వినపడుతున్న వ్యవహారమిది. ఇంకా కొన్నిచోట్ల రేషన్ దుకాణాలలో తంబు వేస్తే చాలు అక్కడే వాటికి సరిపడా నగదు సమకూరుస్తున్నారని సమాచారం. ఒకరిని చూసి మరొకరు రేషన్ దందాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. వీటిపై దృష్టి పెట్టి అధికారులు నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# కేసిఆర్ వల్లనే సీతారామ కల సాకారం

### సీతారామ సక్సెస్ పట్ల నామ నాగేశ్వరరావు హర్షం

### రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

ఖమ్మం ప్రతినిధి జూన్ 28 ప్రజా జ్యోతి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవిరళ కృషి, భగీరథ అద్భుత ప్రయత్నంతో సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమై, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల జల సంకల్పం నెరవేరిందని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నీటితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలు సస్యశ్యామలమై, అన్నదాతల కలలు సాకారం అవుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఘనత కేసీఆర్దేనని పేర్కొన్నారు. కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ప్రతిష్టాత్మకంగా తీసికొని ఈ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి, కరవును పారదోలే కల్పతరవుగా ప్రాజెక్టును పూర్తి చేశారని చెప్పారు.ఈ మొదటి దశ పంపు హౌస్ ద్వారా గోదావరి జలాలు ఊరూరా పరుగులిడి, లక్షలాది ఎకరాలకు చేరతాయని అన్నారు.కేసీఆర్ ఉక్కు సంకల్పం వల్లనే ఈ ప్రాజెక్టు కల సాకారమైందని చెప్పారు.ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా రైతుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్టు ను జిల్లా రైతాంగానికి అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే దాదాపు పనులన్నీ పూర్తి అయ్యాయని చెప్పారు.ఈ విజయంలో భాగస్వాములైన నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బందిని కూడా అభినందిస్తున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు.

# డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎంపీటీసీ ప్రభాకర్ రావు

**తల్లాడ, జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఎంపీటీసీ పరిధిలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం తల్లాడ మండలంలోని అంజనాపురం గ్రామంలో రూ 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో మంజూరైన డ్రైనేజీలకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వర్షాకాలంలో మురికి నీరు రోడ్లపైకి చేరుతుంటే వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం గ్రామం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, నాయకులు పులి కృష్ణయ్య, కార్యదర్శి శ్రీను, కొమ్మినేని చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

**దుకాణదారులకు హెచ్చరిక**

**ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్**






**కల్లూరు జూన్ 28 (ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో దుకాణదారులు రోడ్లపై నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వ్యవహరించి చెత్తను రోడ్లమీద వేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధ్యం ఎక్కువగా ఉంటుందని ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే 2018 యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చి జరిమానా విధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి దుకాణదారుడు జాగ్రత్త వహించి చెత్తను తమ దగ్గర భద్రపరుచుకొని పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు ఆ చెత్తను అందించాలని వారు తెలిపారు. ఇట్టి ఆదేశాలను నిర్లక్ష్యం చేసి ఎవరైనా రోడ్లపై చెత్త వేసినట్లయితే వారి షాపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఈ నిబంధనలు పాటిస్తూ గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. గతంలో పనిచేసిన ఎంపీడీవోలు రోడ్లపై దుకాణదారులు తమ ఇష్టానుసారంగా చెత్త వేయడంతో రోడ్లంతా చెల్లాచెదురై అపరిశుభ్రతను తలపించేది. వర్షాకాలంలో వర్షానికి గాలికి ఇబ్బందికరంగా మారేవి. ఇట్టి పరిస్థితులను గమనించిన అధికారులు మేజర్ గ్రామపంచాయతీలో సిబ్బంది తక్కువగా ఉండి పని భారం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతిచోట పారిశుద్ధ్య పనులు ఉండగా మెయిన్ రోడ్ లో ఎక్కువ మంది సిబ్బంది పనిచేయటం వలన ఇబ్బందికర పరిస్థితులు తలెత్తేది. ఆ వార్డుల్లో ఉన్న ప్రజలు పారిశుద్ధ్యంపై అనేకసార్లు గ్రామపంచాయతీలో ఫిర్యాదులు చేయడంతో అధికారులకు నోటీసులు ఇచ్చి ఎట్టి పరిస్థితుల్లో చెత్త బయట పారేయరాదని మీ వద్ద ఉంచుకొని గ్రామపంచాయతీ బండ్లు వచ్చినప్పుడు ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి రోడ్డు మీద చెత్త వేస్తే జరిమాన విధించి చర్యలు చేపట్టిన సంఘటనలు గతంలో జరిగాయి. అదేవిధంగా ప్రస్తుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి పెట్టి మెయిన్ రోడ్డుపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవడం వలన పారిశుద్ధ్య పనులు వేగవంతంగా జరగడానికి అవకాశం ఉంటుందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడానికి అవకాశం ఉంటుందనీ వారు అభిప్రాయపడ్డారు. కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలిచ్చి మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## ఘనంగా పి వి జయంతి వేడుకలు

**సత్తుపల్లి జూన్28 ప్రజా జ్యోతి ఆర్. సి:** మాజీ ప్రధాని పివి నరసింహారావు 103 జయంతి వేడుకలను పట్టణం లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి వి నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని అందరికీ ఉపయోగపడే వ్యక్తి మన దేశానికి ప్రధానిగా రావటం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమం లో తోట సుజలారాణి, గాదె చేన్నారావు, ఉడత నేని అప్పారావు, సాంబా, కొడిమెల అప్పారావు, పింగళి సామేలు, శర్మ, గోపాల్ రావు కాంగ్రెస్ నాయకులు తదితరులు వున్నారు.

# రైతు భరోస పై సూచనలు ఇవ్వండి

**నేడు కారేపల్లి సొసైటీలో ప్రత్యేక సమావేశం**

**కారేపల్లి జూన్ 28 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా (పంట పెట్టుబడి సహాయ పథకం) పకడ్బందీగా అమలుకు రైతుల సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయించిందని కారేపల్లి సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, కార్యదర్శి బొల్లు హనుమంతరావులు అన్నారు. శుక్రవారం సొసైటీ కార్యాలయం లో పాలకవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు భరోసాపై రైతుల సలహా, సూచనల కోసం శనివారం కారేపల్లి సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో రైతుబంధు పథకం అమలులో తప్పిదాలు జరిగాయని, పథకం దుర్వినియోగం అయిందని ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం రైతు భరోసా (పెట్టుబడి సహాయ పథకం) అమలుకు రైతులనుంచి సూచనలు కోరుతుందన్నారు. ఈ ప్రత్యేక సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ



సమావేశంకు రైతు సోదరులు హాజరై, రైతు భరోసా అమలకు తీసుకోవలసిన చర్యలపై సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు ధారావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరా లాల్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, మధ్యాహ్నపు శ్రీనివాస్, ఇల్లంగి పాప తదితరులు పాల్గొన్నారు.

# జే.వి.ఆర్ ఓ.సి లో సన్మాన కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు.....**




**సత్తుపల్లి, జూన్ 28: (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనిలో సెక్యూరిటీ జమేదార్ గా విధులు నిర్వర్తించి పదవివిరమణ చేస్తున్న అమర్లపూడి దేవదానం, బదిలీ పై ఇల్లందు గనికి వెళుతున్న బానోతు రాందాస్ ల సన్మాన కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణలోను సింగరేణి ప్రభుత్వ ఆస్తులు కాపాడడంలో ఇరువురు చేసిన ఎనలేని కృషిని సెక్యూరిటీ అధికారి ప్రశంసించారు. పదవి విరమణ చేపట్టిన దేవదానం ఆరోగ్యంలోనూ బదిలీపై వెళుతున్న రాందాస్ విధులలో నిబద్ధత పాటించాలని వారికి దేవుడు ఆశీస్సులు అందజేయాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ కె. దేవదాసు, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, జమేదార్ లు బి. విజేందర్, టి. మల్లేష్, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# సింగరేణి పంచాయతీలో ఫ్రైడే డ్రై డే

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు**

**పంచాయితీ కార్యదర్శి యాక లక్ష్మి**

**కారేపల్లి జూన్ 28 ప్రజా జ్యోతి:** గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని సింగరేణి పంచాయతీ కార్యదర్శి యాకలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన సింగరేణి గ్రామపంచాయతీలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా అంతర్ రహదారులలో డ్రైనేజీలను పరిశుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంట ఉండాలని సూచిస్తూ వ్యర్థ పదార్థాలను మురికి కాలవలో వేయవద్దని గ్రామస్తులకు సూచించారు. ప్రతి రోజు పంచాయతీ ట్రాక్టర్ వీధుల్లోకి వస్తుందని అందులోనే చెత్తాచెదారం వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాదేపాడు లో ఆర్ఎంపీ డాక్టర్ పై కేసు నమోదు

**ఎస్ ఐ, ఎన్. రాజారామ్**




**కారేపల్లి జూన్ 28ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన ఆర్ఎంపి అన్వర్ పై శుక్రవారం పోలీస్ కేసు నమోదు అయింది. కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ తెలిపిన వివరాల ప్రకారము గాదెపాడు గ్రామానికి చెందిన సైఫ్ జాన్ గత కొంతకాలం క్రితం జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ అన్వర్ దగ్గరకు ప్రథమ చికిత్స కొరకు వెళ్లాడు. ఆర్ఎంపీ అన్యర్ తన యోగ్యతకు మించి ఫిర్యాదుదారునికి అధికమౌతాధిలో ఆంటీబాటిక్స్ ఇవ్వడం వల్ల బాడీలో రియాక్షన్ వచ్చి బీపీ డౌన్ కావడంతోపాటు మూర్చలోకి పోయి అనారోగ్యం పాలయ్యాడు. దీంతో సదరు ఆర్ఎంపి తన సొంత వాహనంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించి వైద్య ఖర్చులు మొత్తం నేనే చూసుకుంటా అని హామీ ఇచ్చాడు, ఆ తర్వాత తనను పట్టించుకోకపోవడం వల్ల స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆర్ఎంపీ పై చర్య తీసుకోవాలని ఫిర్యాదు నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

# కారేపల్లి రైలు సమస్యలను పరిష్కరించాలని వినతి



**కారేపల్లి జూన్28 ప్రజాజ్యోతి:** కారేపల్లి రైల్వే జంక్షన్ లో సమస్యలను పరిష్కారించాలని కోరుతూ కారేపల్లి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యుడు, బిజెపి సీనియర్ నాయకుడు తురక నారాయణ శుక్రవారం హైదరాబాదులోని దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ విషయంలో గతంలో ప్రయాణించిన రైళ్లన్నీ పునరుద్ధరించాలని, ప్రత్యేకంగా ఈ మార్గం ద్వారా నడుస్తున్న అన్ని రైళ్లను కారేపల్లి స్టేషన్లో నిలుపుదల చేయాలని, రిజర్వేషన్ కార్యాలయం ప్రారంభించాలని, భద్రాచలం నుంచి తిరుపతి వరకు రెండు పుణ్యక్షేత్రాలను కలిపే విధంగా ఒక రైలును ఏర్పాటు చేయాలని ఈ వినతిపత్రంలో కోరినట్లు నారాయణ పేర్కొన్నారు. గతంలో సైతం దక్షిణ మధ్య రైల్వే శాఖకు పోస్టు ద్వారా పంపిన దరఖాస్తులను సైతం రైల్వే డిఆర్ఎం శ్రీనివాస్ జి కు అందజేసి సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు.

# బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి.

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 28 ప్రజా జ్యోతి :** కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక సరిత క్లినిక్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలం పాటలో పోటీపడాలనే స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి. కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను కేటాయించడం సరైంది కాదన్నారు. మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటని అన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముంటుందని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ వలన క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని. అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టారని, ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు, మరో 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని, రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటీకరణ అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమననీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండిరచాలని అన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేగంగా జరిగితే విద్యుత్తు ధర విపరీతంగా పెరుగుతుందని అన్నారు.



సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడగండి పోయాయని కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని వేలంపాట ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనటం ఆశ్చర్యకరమని ఇది వేలంపాట ప్రక్రియను ఆమోదించడమే కదా అని ఆయన అన్నారు. కాబట్టి శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాక్‌లను కూడా తక్షణమే సింగరేణికి అప్పగించాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలని లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, సింగరేణి బొగ్గుగని కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, సి పి ఎం రాష్ట్ర నాయకులు తాళ్ళ నాగరాజు, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎస్.కె.బషీరుద్దీన్, ఆర్.ప్రకాష్, పార్టీ 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, జిల్లా నాయకులు ఎస్.కె.వి.ఎ.మీరా, చింతల రమేష్, వజినేపల్లి శ్రీను, బండారు యాకయ్య, పి.నాగసులోచన, శీలం వీరబాబు, భాగం అజిత, బేగం, బూబి, పగడాల నాగేశ్వరరావు, సత్యనారాయణ, గణపతి, ఉమ్మినేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి సోపానాలు

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్**





**తిరుమలాయపాలెం, జూన్ 28, ప్రజా జ్యోతి :** పాఠశాలలో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని నేటి విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి సోపానాలు అని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తెలిపారు శుక్రవారం ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోదరుడు విశ్వేశ్వరరావు కుమారుడు స్వర్గీయ తాతా నిఖిల్ చౌదరి జయంతి సందర్భంగా మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, విద్యాభ్యాస పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్, నిఖిల్ చౌదరి తల్లిదండ్రులు విశ్వేశ్వరరావు, నాగమణి కుటుంబ సభ్యులు తాతకిష్టమయ్య, కమలమ్మ, మనీషా, రవీందర్ పిండిప్రోలు ఎంపిటిసి వెంకటేశ్వర్ లు రూరల్ ఎంపీపీ బెల్లం ఉమారాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ,ప్రైవేట్ హాస్టల్స్ పై ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ కమిటీ నీ ఏర్పాటు చేయాలి.

**విద్యార్థులకు న్యాయం చేయాలి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్,**

**ఖమ్మం టౌన్ జూన్28 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాస్టల్లో కాకుండా ప్రైవేటు విద్యాసంస్థలు నిర్వహిస్తున్న హాస్టల్లో కూడా లక్షలాది రూపాయలు పే చేస్తూ విద్యార్థులు చదువుకుంటున్న వైనం ఈరోజు రాష్ట్రంలో జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ హాస్టల్స్ కూడా పట్టించుకోని వైనం రాష్ట్రంలో కనిపిస్తుంది. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్స్ ను కూడా వారు చెక్ చేసి ప్రైవేటు హాస్టల్స్ లో లక్షలాది రూపాయలు కడుతూ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు సక్రమమైన ఆహారం అందుతున్నదా లేదా అనేది ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ రాష్ట్ర యంత్రాంగం గాని జిల్లా యంత్రాంగం గాని దృష్టి పెడితే విద్యార్థులకు న్యాయం జరిగే పరిస్థితి ఉంటుందని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహేశ్, సత్యం ఈ సందర్భంగా తెలిపినారు అదేవిధంగా రాష్ట్రంలో కుప్పలు తేప్పలుగా పెరిగిపోతున్న ప్రైవేటు



స్కూల్లు కాలేజీలు ఎలాంటి పర్మిషన్స్ లేకుండానే స్కూలు హాస్టల్స్ కాలేజీ హాస్టల్స్ ని పెడుతున్నారు కాబట్టి వీటిపై కూడా ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా టిఎస్ఎస్ఏ నాయకులు పేర్కొన్నారు హాస్టల్లో ఉండే విద్యార్థులు లక్షలాది రూపాయలు ఫీజులు కడుతూ సరైన ఆహారం అందక చాలా ఇబ్బందులు పలు అవుతున్నారని తల్లిదండ్రుల పేర్కొంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలో కూడా అధికారులు ఆహారం విధానాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా కూడా ఒక టాస్ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది,

# రోగాలతో మంచం పట్టిన గ్రామం ఇంటిలో ఒకరికి వైరల్ ఫీవర్

**మీడియా కథనాలతో కదిలిన జిల్లా వైద్య యంత్రాంగం. జల్లేపల్లి గ్రామంలో 50 దాటినా రోగుల సంఖ్య**

**జల్లేపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి : డాక్టర్ మాలతీ.**

**తిరుమలాయపాలెం, జూన్ 28, ప్రజా జ్యోతి :** పారిశుధ్య లోపమో, త్రాగునీరు లోపమో కానీ తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి గ్రామంలో ఇంటికొకరు చొప్పున మంచం పట్టారు. కారణం ఏమైతే ఏమో కాని ఇంటిలో ఒకరికి విష జ్వరం తాకిడితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత కొద్ది వారాలుగా ఒక్కొక్కరిగా తీవ్రంగా శ్వాస, కీళ్లనొప్పులు, తలనొప్పితో పాటు జ్వరంతో బాధపడుతున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొదిన ఎంతకీ తగ్గకపోవడంతో ప్రవేట్ హాస్పిటల్ ని సంప్రదించారు. జ్వరాల నుంచి కోలుకున్నప్పటికీ ప్రవేట్ హాస్పిటల్ బిల్లులతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నామని పేషెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాలతి అధిక విష జ్వరాలతో బాధపడుతున్న జల్లెపల్లి గ్రామాన్ని డి ఎం హెచ్ ఓ మాలతి సందర్శించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని పరిశీలించారు. జ్వరాలతో బాధపడుతున్న రోగుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, మలేరియా లాంటి భయంకరమైన రోగాలను వ్యాపింపజేసే దోమల పుట్టుకకు కారణం తెలియపరిచారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధుల



గురించి తెలియపరిచాలని ఆశాలకు వైద్య సిబ్బందికి తెలియపరిచారు. గ్రామంలోని ప్రజలు పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. వైద్య విభాగంలో ప్రతి ఒక్కరూ మేల్కొని పనిచేయాలని అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాలతి, జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ సీఈవో బి నాగలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎంపీ ఓ రాజేశ్వరి, పి హెచ్ ఎన్ నిర్మల జ్యోతి, హెచ్ ఇ ఓ నరేష్ రామయ్య, సూపర్వైజర్ టీవీ వి కుమారి, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ పై దాడికి నిరసనగా వైరాలో పెన్ డౌన్ కార్యక్రమం

**విధుల్లో ఉన్న కమిషనర్ పై కొందరు దాడి చేయటం సరైనది కాదు : వైరా ఎంవీఐ వరప్రసాద్**

**వైరా, జూన్ 28 ( ప్రజా జ్యోతి ):** హైదరాబాదులోని రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కుమార్ పై ఆటో యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్ చేసిన దాడికి నిరసనగా శుక్రవారం ఖమ్మంజిల్లా వైరాలో అధికారులు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎంవీఐ వి. వరప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు పెన్ డౌన్ చేపట్టారు. అనంతరం ఎంవీఐ వరప్రసాద్ మాట్లాడుతూ విధుల్లో ఉన్న కమిషనర్ పై కొందరు దాడి చేయటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటువంటి దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర యూనియన్ సంఘాల ఆదేశాల మేరకు ఈ దాడికి నిరసనగా వైరాలో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది నిచ్చెల,రాజశేఖర్,సురేష్, బాబురావు,నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# స్పెల్-బీ విజేతలకు బహుమతి ప్రదానం



**మధిర జూన్ 28 ప్రజా జ్యోతి:**విద్యార్థులకు స్పెల్ బి పరీక్ష నిర్వహించి వారికి బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మధిర పూర్వవిద్యార్థి, బహుముఖ ప్రజ్ఞాశాలి, డాక్టర్ అయినాపురపు వెంకట రమణారావు , మధిర టి.వి.ఎమ్.పాఠశాల సందర్శించి ఎనిమిదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు స్వయంగా స్పెల్ బీ పరీక్ష నిర్వహించి మంచి ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులకు, ఒక్కొక్కరికి, రూ.500/- విలువచేసే చేతి గడియారం బహూకరించి వారిని ఆశీర్వదించారు. ప్రతిభ చూపిన నక్షత్ర, సిరి చందన, నజీమ్, లీలా ప్రసాద్ మరియు తదితర విద్యార్థులు శ్రద్ధతో, గురువుల పట్ల వినయ విధేయతలతో, జీవితంలో ఉన్నత స్థాయికి ఎడగాలనే జిజ్ఞాసతో, విద్యార్థి ముందడుగు వేయాలని, యోగ్యులైన విద్యార్థులకు తన సహాయం ఈ పాఠశాల పూర్వవిద్యార్థిగా, ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. పూర్వవిద్యార్థి సంఘ కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావు,( పధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, అధ్యాపకవర్గం, డాక్టర్ రమణారావుకి మాధవరపు నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



# జక్కంపూడి సంపూర్ణంగా కోలుకోవాలి..

**పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తల్లాడ, జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల కృష్ణమూర్తి అనారోగ్యానికి గురికావడంతో మంత్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కృష్ణమూర్తి కుమారుడితో కొద్దిసేపు మాట్లాడారు. మంత్రిని కలిసేందుకు వచ్చిన మండల నాయకులను పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్ రావు, సరికొండ అప్పలరాజు, మారెళ్ళ మల్లికార్జునరావు, సామినేని రామ అప్పారావు, రాయల రాము, వేమి శెట్టి నాగన్న, దీవెల వెంకటేశ్వరరావు, అనుమోలు బుద్ధి సాగర్, తదితరులు ఉన్నారు.

# పిండిప్రోలు పెట్రోల్ బంక్ వద్ద లారీ ట్యాంకులో డీజిల్ చోరీ



**తిరుమలాయపాలెం, జూన్ 28, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని పిండిప్రోలు సమీపంలో ఉన్న కొత్త భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీ ట్యాంకులో డీజిల్ చోరీ చేసిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది పోలీస్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పిండిప్రోలు సమీపంలో ఉన్న కొత్త భారత్ పెట్రోల్ బంక్ వద్ద కాకినాడ నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్ర రావడంతో బంకు వద్ద లారీ ఆపి సేద తీర్చుకుంటుండగా శుక్రవారం తెల్లవారుజామున ఇద్దరు వ్యక్తులు కారులో వచ్చి లారీ ట్యాంకులో ఉన్న 200 లీటర్ల డీజిల్ చోరీ చేశారని డీజిల్ విలువ 19 వేల రూపాయల విలువ ఉంటుందని లారీ డ్రైవర్ జగన్ ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజును ఢిల్లీలో కలిసిన మున్నూరుకాపు యువత

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 28 ప్రజాజ్యోతి:** రాజ్యసభ సభ్యులు,భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు యువత ప్రముఖులు పార్లమెంటులో మర్యాద పూర్వకంగా కలిశారు.ఉత్తర భారత పర్యటనలో భాగంగా శుక్రవారం పార్లమెంట్ సందర్శనకు వెళ్లి తమ అభిమాన నాయకులు, తెలంగాణ మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షులు,ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిశారు.ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో వనమాల ప్రవీణ్ కుమార్,యాద క్రాంతి, భండారి అనిల్, లవకుమార్, మామిడి బాలకృష్ణులు ఉన్నారు.